JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | గురువారం 17-09-2026
Medchal - Malkajgiri | Thursday 17-09-2026
Follow: jayabherinews
సంపుటి : 03 | సంచిక : 107
పేజీలు : 8 | వెల : 5
Vol. 03 | Issue 107 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com



2 లో

## యూపీఐ ఛార్జీల వెనుక అమెరికా హస్తం?

■ తేల్చేసిన కేంద్రం..!

జయభేరి, న్యూఢిల్లీ :

భారత్ లో 2 వేలు దాటిన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ ఛార్జీలు విధిస్తూ నేషనల్ పేమెంట్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా తీసుకున్న నిర్ణయం విమర్శల పాలవుతోంది. గతంలో నోట్ల రద్దు సమయంలో యూపీఐ లావాదేవీలను పెంచాలనే లక్ష్యంతో కేంద్రం తీసుకున్న చర్యలతో జనం నగదు వాడటమే దాదాపుగా మానేశారు. ఇలాంటి సమయంలో యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించడాన్ని వ్యాపారులతో పాటు సాధారణ వినియోగదారులు కూడా జీర్ణించులేకపోతున్నారు. అమెరికాకు చెందిన వీసా, మాస్టర్ కార్డ్ లావాదేవీల్ని పెంచేందుకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందున్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఇవాళ యూపీఐ ఛార్జీలపై వస్తున్న విమర్శలపై స్పందించింది.


2 లో

## భారత నేవీ నౌకను ఢీకొట్టిన పాక్ నేవీ నౌక..!

■ కేంద్రం సీరియస్, సమన్లు..!

జయభేరి, న్యూఢిల్లీ :

భారత్ పై పొరుగుదేశం పాకిస్తాన్ మరోసారి కవ్వింపు చర్యలకు దిగింది. అంతర్జాతీయ జలాల్లో మన నేవీ నౌకను పాకిస్తాన్ నేవీ నౌక ఢీకొట్టింది. ఎలాంటి కవ్వింపులు లేకుండా చోటు చేసుకున్న ఈ ఘటనపై కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. తక్షణం పాక్ రాయబారికి సమన్లు జారీ చేసింది. పాకిస్తానీ నౌకాదళ యూనిట్ల ఆమోదయోగ్యం కాని వృత్తివిరుద్ధమైన ప్రవర్తన కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని విదేశీ మంత్రిత్వ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే మన నౌకాదళ నౌకకు ఎలాంటి నష్టం జరగలేదు. గతేడాది పాకిస్తాన్ పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ తరుణంలోనే అంతర్జాతీయ జలాల్లో నిన్న సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం.

## తెలంగాణలో మరో కొత్త పథకం

■ ఒక్కొక్కరికి నేరుగా రూ.1 లక్ష సాయం.. నవంబర్ 19న ప్రారంభం




జయభేరి, హైదరాలాబాద్, సెప్టెంబర్ 16 :

తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకంపై రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కోసం తొలి విడతగా రూ.1 లక్ష వరకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నవంబరు 19 నుంచి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించేలా అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సంక్షేమ పథకాల అమలు,

...మిగతాది 2 లో

## చెప్పిన దాని కన్నా గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే సరెండర్ చేస్తా..

■ తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



జయభేరి, హైదరాలాబాద్, సెప్టెంబర్ 16 :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో భూముల గురించి చేసిన ప్రకటనపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు. తాను ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్న భూముల కన్నా గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే సరెండర్ చేస్తానని తేల్చిచెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో 22ఏ పై జరిగిన చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన కుటుంబానికి ఎక్కడో భూములు ఉన్నట్టుగా ప్రస్తావించిన అంశంపై ఎక్స్ వేదికగా కవిత స్పందించారు. అసెంబ్లీలో సీఎం ఎవరెవరి పేర్లు ప్రస్తావించి వారికి ఎక్కువ భూములు ఉన్నట్టుగా చెప్పారో వారందరిపై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. సీఎం అసెంబ్లీలో ఎవరెవరికి అక్రమ భూములు ఉన్నట్టు చెప్పారో వారందరిపై సరైన విచారణ జరిపిస్తారన్న నమ్మకం తనకు లేదన్నారు. అసెంబ్లీలో ఈరోజు సీఎం చదివిన భూముల చిట్టాలో నిజాలు నిగ్గు తేలాలంటే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. "సీఎం ఈ రోజు అసెంబ్లీలో ప్రస్తావించిన గుంట నక్క, కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండే సీఎం గూఢచారి సహా నవీన్ రావు,

...మిగతాది 2 లో


2 లో

# ప్రభుత్వ భూమి తేలితే..

## అక్కడే దళితులకు పంపిణీ చేస్తా..

■ కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం రేవంత్ ఆదేశాలు

■ కలెక్టర్, మంత్రులకు 30 రోజుల డెడ్‌లైన్

జయభేరి, హైదరాబాద్ :

కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు ఆదేశాలు జారీ చేస్తూ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. కేసీఆర్ ఫాంహౌస్ పరిసరాల్లో ఉన్న ప్రైవేటు భూమి ఎంత, ప్రభుత్వ భూమి ఎంత అనే లెక్క తేల్చాలని కలెక్టర్, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విచారణ పర్యవేక్షణ బాధ్యతను ముగ్గురు మంత్రులకు అప్పగించారు. నెలరోజుల్లోగా కేసీఆర్ ఫాంహౌస్ భూముల లెక్కలు తీయకపోతే అధికారులు, మంత్రులపై చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడబోమని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమి తేలితే.. అక్కడే దళితులకు పంపిణీ చేస్తామని ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫాంహౌస్ భూములపై విచారణకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. తాజాగా తెలంగాణ అసెంబ్లీలో 22ఏ భూముల అంశంపై జరిగిన చర్చ సందర్భంగా కేసీఆర్ కుటుంబ సభ్యులు, సమీప బంధువుల పేర్లపై ఉన్న భూముల వివరాలను సభ ముందు రేవంత్ రెడ్డి ఉంచారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టారంటూ రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలకు తెరతీశారు. ఈ క్రమంలోనే ఎర్రవల్లిలో ఉన్న కేసీఆర్ ఫాంహౌస్‌కు సంబంధించిన భూములపై సమగ్రంగా విచారణ జరిపి 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తక్షణమే రెవెన్యూ అధికారులు.. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వాలని, ఆ వెంటనే విచారణ చేపట్టాలని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసీఆర్ ఫాంహౌస్ భూముల విచారణను మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షిస్తారని సీఎం తేల్చి చెప్పారు.

# తిరుమలలో భక్తులకు కొత్త అనుభూతి

■ తిరుమలలో కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం

■ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో భక్తులకు ఎక్స్ పీరియన్స్ కేంద్రం

జయభేరి, తిరుమల :



తిరుమలలో భక్తులకు కొత్త సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయి. భక్తుల సేవలను మరింతగా పెంచే క్రమంలో కొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా కొత్త యాప్ తో పాటుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో భక్తులకు ఎక్స్ పీరియన్స్ కేంద్రం ప్రారంభించారు. అదే విధంగా మ్యూజియం ను అందుబాటులోకి తీసుకొచ్చారు. తిరుపతి లో భక్తుల కోసం స్కై వాక్ కోసం కసరత్తు చేస్తున్నారు. ఇక.. తిరుమలలో కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం అయ్యాయి. తిరుమలలో బ్రహ్మోత్సవాల వేళ భక్తుల కోసం కొత్త సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. సీఎం చంద్రబాబు తిరుమల పర్యటన వేళ వీటిని ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వెలుపల నూతనంగా నిర్మించిన 'పిలిగ్రిమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్'ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దర్శనం కోసం వేచి ఉండే భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను చేకూర్చేలా, ప్రత్యేకంగా రూపొందించిన 'తిరుమల హీలింగ్, డివోషన్ ఎక్స్‌పీరియన్స్ కేంద్రాన్ని' తిరుమల తిరుపతి దేవస్థానం అందుబాటులోకి తెచ్చింది. తిరుమలలో పర్యావరణ పరిరక్షణను ప్రోత్స హించేలా

...మిగతాది 2 లో

## తెలంగాణలో సెమి కండక్టర్ యూనిట్


2 లో

## స్వేచ్ఛ ఊరికే వచ్చింది కాదు


2 లో

## నయీమ్ హత్య కేసును ఛేదించిన పోలీసులు


3 లో